# ప్రతిపక్షాలకు ఓటేస్తే ఆగమైతం

- పదేండ్ల పనితనాన్ని ప్రజలు ఆలోచించాలి
- హైదరాబాద్‌ను తలపించేలా అభివృద్ధి చేస్తున్నాం
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం..
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జిల్లా కేంద్రంలో మంత్రి ప్రచారానికి హాజరైన జనం



చాయ్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



వృద్ధురాలితో సీతాఫలం పండ్లు కొంటున్న మంత్రి

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 13 : మహబూబ్‌నగర్‌లో పదేండ్లలో చేపట్టి అభివృద్ధి వల్లే వ్యాపారాలు ఎన్నోరెట్లు పెరిగాయని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మాజీ మంత్రి పి.చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని రామ్‌మందిర్‌చౌరస్తా, పాన్‌చౌరస్తా, క్లాక్‌టవర్ చౌరస్తా వద్ద ప్రతి దుకాణానికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మంత్రికి ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తోంది. అనంతరం క్లాక్‌టవర్ వద్ద కార్నర్ మీటింగ్ ద్వారా మంత్రి మాట్లాడారు. ఒకప్పుడు తాగునీటి కూడా తీవ్రంగా కష్టాలు పడిన మహబూబ్‌నగర్ నేడు అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. హైదరాబాద్ తరహా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి మెడికల్ కళాశాలను మన వద్ద ఏర్పాటు చేసుకున్నామని, ఫలితంగా వైద్యరంగం కూడా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు కాటన్‌మిల్ ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశలు లభించేవని, మిల్లు మూతపడిన తర్వాత సమస్యలు ఏర్పడ్డాయన్నారు. నేడు ఐటీ టవర్, అమర్‌రాజా లిథియం గిగా పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశలు కల్పిస్తున్నామన్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధిపై పుస్తకం రూపొందించామని, తనకంటే ముందు ఎమ్మెల్యేగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న వ్యక్తి తన రెండున్నరేండ్ల పాలనపై పుస్తకాన్ని ప్రజలకు అందించగలరా అని ప్రశ్నించారు. కులం, మతం అడ్డుపెట్టుకొని ఎన్నికల్లో గెలిచారని, ఇప్పుడు కూడా ట్రిక్కులు మరోసారి ప్రయోగించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధి చూసి వివిధ పార్టీల్లో ఉన్న మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల ప్రకాశ్ వంటి సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లోకి వచ్చారని తెలిపారు. అంతేకాకుండా ఇక్కడి అభివృద్ధిని చూసి దుబాయ్, అమెరికా నుంచి వచ్చి ఎన్నికల్లో మద్దతు తెలిపి ప్రచారం చేస్తున్నారని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పైసా పనిచేయని నాయకులు అబద్ధపు, మోసపూరిత మాటలతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోయి రాష్ట్రం అదోగతి పాలవుతుందన్నారు. సస్పెన్షన్ బ్రిడ్జి పైపులను కూడా అమ్మేస్తారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇదే ఒరవడి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రామయ్యబౌలిలో బీఆర్ఎస్ నేత సయ్యద్ ఇబ్రహీంతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే హనుమాన్‌పుర, జమ్ములమ్మనగర్‌లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ కోరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటిగణేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌రహెమాన్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, లయన్స్ క్లబ్ చైర్మన్ నటరాజ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతయ్యయాదవ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు వేదావ్రత్, ముస్తాక్ రషీద్, షేక్‌ఉమర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, నరేందర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌నుఆ దరించాలి

- పదేండ్లలోనే ఊహించని అభివృద్ధి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



జాజాపూర్‌లో కారుగుర్తుకు ఓటేయాలని మహిళకు చెబుతున్న ఎమ్మెల్యే ఎస్‌ఆర్ రెడ్డి

నారాయణపేట రూరల్, నవంబర్ 13 : కాంగ్రెస్‌కు ఓటెసి గెలిపిస్తే మళ్లీ చీకటి రోజులు పునరావృతమవుతాయని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జాజాపూర్, మేక హనుమాన్‌తండా, తిర్మల్‌దేవునిపల్లి, తిర్మలాపూర్ గ్రామాల్లో గడపగడపకూ బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. కరెంటు కోతలు, సాగునీళ్లు లేక రైతులు ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నిరంతరం వెలుగులు, సాగునీటితో సాగు సంబురంగా మార్చారన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, జెడ్పీ కోఆప్షన్ తాజుద్దీన్, మండలాధ్యక్షుడు రాములు, మైనార్టీ మండలాధ్యక్షుడు అలీశేర్, నాయకులు వెంకటప్ప, జావిద్, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, నర్సిములు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- చిన్నచింతకుంటలో ఎన్నికల ప్రచారం



పెద్ద వడ్డెమాన్‌లో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), నవంబర్ 13 : 60ఏండ్లు కాంగ్రెస్ పాలనలో ఎంతో వెనుకబాటుకు గురయ్యామని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నచింతకుంట మండల కేంద్రంతోపాటు చిన్న వడ్డెమాన్, పెద్ద వడ్డెమాన్, ఏదులాపూర్ గ్రామాల్లో స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, మహిళలు ఆలకు ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో చెప్పినవి, చెప్పనివి వందశాతం అమలు చేశామన్నారు. ఈసారి గెలిస్తే కేసీఆర్ భరోసాతో తెల్లరేషన్‌కార్డు కలిగిన 93లక్షల కుటుంబాలకు రూ.5లక్షల బీమా అందిచనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై ప్రజలకు ఆదరణ పెరుగుతున్నదన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. సీట్ల కోసం కొట్టుకునే కూటమి నేతలను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు.

## ప్రతిగడపకూ సంక్షేమ పథకం

- అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- మిడ్జిల్ మండలంలో ఎన్నికల ప్రచారం




మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్, నవంబర్ 13 : ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వల్లబురావుపల్లి, దోనూర్, వస్పుల్, సింగందొడ్డి, లాక్యతండా, గొల్లోనికుంటతండా, చౌటకుంటతండా, రాయినోనికుంట తండా, కాటోనిగడ్డతండా, మసిగుండ్లపల్లి, వేముల, తమడకుంటతండా, వాడ్యాల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని ప్రతి గడపకూ ఏదో ఒక సంక్షమ పథకం అందించిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. ప్రతిపక్షాల నాయకులు ఎన్నికలు రాగానే వచ్చి అమలుకు సాధ్యంకాని హామీలతో మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారిని నమ్మి ఓటేస్తే గోసపడుతామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి, చెడు ఆలోచించి, పనిచేసేవారికి అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారం అవుతుందని, ఇందుకు సాక్ష్యం పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయడమేనన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండువైపులా సీఎం కేసీఆర్ పదేండ్లలోనే 60ఏండ్ల అభివృద్ధి చేసి చూపించారన్నారు. గ్రామాల రూపురేఖలు మారిపోయాయని, అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..**

కాంగ్రెస్, బీజేపీకి చెందిన 100 మంది నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖబాలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుసమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులుగుప్త, శ్యామ్‌రెడ్డి, బాలు, మధుసూదన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, జంగిరెడ్డి, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, నిరంజన్, రవి, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకటే..

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూరు, నవంబర్ 13 : ప్రజలు కాంగ్రెస్ నమ్మి ఓటేస్తే కటిక చీకటి తప్పదని, ఆలోచించి ఓటు వేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నేరడిగం, బైరంపల్లి, ఉజ్జెల్లి, నేరడిగం దొడ్డి గ్రామాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మరోమారు మోసం చేయడానికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో వస్తోందని, ఆ పార్టీకే తెలంగాణలో గ్యారెంటీ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో పాలమూరు కరువుతో అల్లాడిపోయిందని, నాడు చేయలేని అభివృద్ధి అధికారమిస్తే చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, లేదంటే మళ్లీ అభివృద్ధి వెనక్కి వెళ్లిపోతుందన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని, అలాంటి నేతను మళ్లీ సీఎంను చేస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ప్రజలు మంచి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఢిల్లీలో ఉండి గాలిమాటలు మాట్లాడే కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోతామన్నారు. కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, జెడ్పీటీసీ వెంకటయ్య పీఏసీసీఎస్ వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అడవిసత్యారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి